




మా బలరాం న్యూఎలిఫిన్‌స్టన్‌లో 'లిస్బన్' చూడ్డానికి వెళ్లాడు. ఆవేళ అనుకోందే వాడు వాసంతి ప్రక్కనే కూర్చోవడం తటస్థించింది. అసలు వాడు ఆడపిల్లలంటే ఆమడదూరం పారిపోయేరకం. మరి వాడికా బుద్ధి ఎలా పుట్టిందో. ఆ అమ్మాయిని గాఢంగా ప్రేమించేసి ఊరుకున్నాడు.

ఆ అమ్మాయి పేరు వాసంతి అని వాడికి తెలియదు. ఇంతకి ముం దెప్పుడూ [illegible]డు ఆ అమ్మాయిని చూడనేనా లేదు. అయితే ఆ అమ్మాయిని చూసే చూడ్డంతో ఆమె తనకోసమే పుట్టిందనే దృఢాభిప్రాయం వాడిలో లోతుగా పాతుకుపోయింది. ఆ అమ్మాయితో ఎలా పరిచయం కలగజేసుకోడమూ ఆమెని ఎలా పలకరించడమూ అనే ఆలోచనతో ఇంటర్వల్ వచ్చేదాకా సతమతమౌతూనే ఉన్నాడు మావాడు.

అకస్మాత్తుగా మావాడికి తన పాదంమీద ఏదో బరువుగా ఉన్నట్టూ, ఉండుండి పాదం చచ్చేట్లా నొప్పి పెడుతూన్నట్టూ అనిపించింది. తను కూర్చున్న కుర్చీ కాలు పాదంమీద పడిందో లేక వెనకనుంచి ఏదేనా బరువైన రాయి పాదంమీదికి దొర్లిపడిందో అన్న అనుమానం మా బలరాంని బాధించ సాగింది. ఇంతలో ఇటర్వల్‌కి లైట్లు వెలిగాయి. మావాడు క్రిందికి వంగిచూశాడు. తన ప్రక్కనే కూర్చున్న అమ్మాయి పిక్చర్ మీది ఉత్సాహాతిరేకంవల్ల కావును తన బూటుకాలు దర్జాగా మావాడి పాదంమీద ఆన్చి ఉంచింది. అంతేకాదు తన ఆనందానుభూతికి అనుగుణ్యంగా అవసరమని తోచినప్పుడెల్లా తన బూటు హైహీలుతో మావాడి పాదాన్ని అతి నిర్దాక్షిణ్యంగా నొక్కిపారేసోంది.

కొంచెం బాధపడితే పడ్డాడుగాని మా బలరాంకి బలే అవకాశం దొరికింది. "క్షమించండి" అన్నాడు వాడు అతి కామ్‌గా.

ఆ అమ్మాయి తల వాడికేసి త్రిప్పింది. "ఏమిటి ?" అన్నట్టు చూసింది.

"నా పాదం-మీరు ఆనందించడం అయిపోతే నా పాదం తీసుకుందామని."

ఆ అమ్మాయి క్రిందికి చూసింది, సిగుపడిపోయింది. చటుక్కున కాలు తీసుకుంటూ, "వెరీవెరీ సారీ" అంది.

"పరవాలేదు-మీ ఆనందానికి నా పాదం దోహద మిచ్చిందంటే చాలా సంతోషించతగ్గ విషయం."

"నాకు మీరు చెప్పేందాకా నిజంగా తెలియనే లేదు సుమండీ"

"అందులో ఆశ్చర్యమేముంది ? దీన్నిబట్టి మీకు డిటెకివ్ ఫిలిమ్స్ అంటే చాలా ఇష్టమని తెలుస్తోంది."

"ఇంతా అంతా అనుకున్నారా ? చచ్చేటంత ఇష్టం.

"ఈ విషయంలో మనిద్దరం ఒకటే. మరి డిటెకివ్ నవలలు ?"

"ఇంక అడిగారూ; మరీ ఇష్టం."

"ఇంకేం ? మనిద్దరికీ ఈ విషయంలో ఏం తేడా లేదు. మీరు "రజాయిమీద రక్తం" చదివారా ?"

"చదవకేం ? "తెగిన గొంతులు"కంటె చాలా బావుంది నాకు."

"వాహూ అంతే. అసలైన హత్య-రక్తం, గాయాలూ, వికృతరూపం అన్నీ ఉన్నాయి. తెలివైన డిటెక్టివ్-అరంలేని కీలకాల ఆధారంతో అద్భుత పరిశోధన చేశాడు."

ఇద్దరు సాహిత్యప్రియులూ ఒకళ్ళ కళ్ళలోకి ఒకళ్ళు చూసుకున్నారు. సమానసాహిత్యాభిరుచికంటె స్నేహానికి గట్టిపునాది ఇంకేముంది ?

ఆ అమ్మాయి అతి ఉత్సాహంతో "నా పేరు వాసంతి" అంది.

మావాడు అంతకంటె ఉత్సాహంతో, "నా పేరు బలరాం" అన్నాడు.

అంతలో ఆ అమ్మాయి ఉత్సాహం చప్పగా చల్లారిపోయిన దానిలా "ఒక్క

# రాముని శాపం

**మునిపల్లె సరస్వతి**

లంకాధిపతి వైరి రామచంద్రుఁడు,
దండకారణ్యమున దశరధునియానన్,
సంపదలు విడనాడి సీతతో గూడి.
గండములు దాటుచు గడుపుచుండగను-
మాయలేడిని గాంచి మరదిలక్ష్మణుని,
ముదిత సీతాదేవి ముదమారవేడ,
ఇనవంశ సోదరుల్ నిశితశరములతో,
బసిడి జింకను బట్టపయనమైనారు.
మంచి సమయంబంచు నెంచి రావణరాజు,
దండకారణ్యమున కొచ్చిదా నిలచి,
శంఖధ్వనుల జేసి చెలియనుంకించి
పంచవటియందున్న పడతి సీతను బట్టి-
గగన వీధులు దాటె గరుడవాహనురీతి,
విహగ జాలము లన్ని వెఱచె నా ఘడియ,
సుగుణశీలురైన సోదరుల కపుడు
దగిలె నపశకునములు యా నిముసమందె-
శోకవారధి దేలిన శ్రీరామవిభుడు,
పంచవటియందు కాంతలేకుంట గాంచి,
విగతజీవుఁడైన మానవుని రీతిగా
జగములఁబో కార్చు నిట్టూర్పు విడిచె,
చెట్టు పుట్టలనేమిః గుట్టుగా నెన్నో
సకలజీవుల నడిగె సీత సంగతిని-
శోకించి శ్రీరామచంద్రు డానాడు
చేరె నాకాంతార కాసారమునకుః
చక్రవాకములారః మీ చెలియ సీత
ఎందేగెనో జాడ నెరిగింపరమ్మనుచు,
శోకించుచున్నాడ సీతమ్మకొఱకు,
దుఃఖాన్ని ఈనాడు దిగమ్రింగజాలనె.
దంపతులగు చక్రవాకములు,
రాముని శోకముగాంచి నవ్వినవి-
శోకసంద్రము నున్న శ్రీరామవిభుని
మనసు కూరట లేక మరి బాధ రెచ్చెః
రామరాజ్యము నేలు రామాభిరాముఁడు,
తామసము విడలేక శాపమును విడచె,
చక్రవాకము లార ఏరాత్రిసమయముల,
చెలుల చెంతనెనుండి శోకింతురనియె,
చూపు లేకుండగా చక్రవాకములు,
ప్రియుల చెంగటనుండి ప్రేమ నెరుఁగకను,
ఆనాటి నుండియు నీనాటివరకు
రామశాపము దలచి రాత్రి దుఃఖించుః

★

# పప్పులో విషం

సంగతి-మనం ఇలా మాట్లాడుతూండగా మా నాన్న చూశారంటే కొంప మునిగిందన్న మాటే. ఆయన అసలే రిటైర్డు మిలిటరీ ఆఫీసరు-అందులో ముక్కోపి."

మా బలరాం గ్రుడ్లుమిటకరిస్తూ "అలాగా" అన్నాడు.

"అసలు సంగతి-ఫార్మల్ గా ఇంట్రడ్యూస్ చెయ్యబడకుండా నాతో మాట్లాడే వాళ్లని చూస్తే మా నాన్నకి మహాఒళ్ళుమంట. ఆయన అటువంటి వాళ్ళని ఎంతేనా ద్వేషిస్తారు."

నీళ్ళు నములుతూ మావాడు మళ్లీ "అలాగా" అన్నాడు.

వాసంతి మరుక్షణంలో విషయాన్ని మార్చేస్తూ "మీరు లక్షాధికారనుకోండి- డబ్బుకోసం మిమ్మల్ని ఎవడో హత్య చేస్తాడు. పదునైన కైజారుపోటుతో హత్య జరగడం బావుంటుందా? లేక విరసవిషగంధ కాల ప్రయోగంద్వారానో తుదముట్టించ బడడం బావుంటుందా? చెప్పండి!" అంటూ మా బలరాంని నిలవదీసి అడిగింది.

మా బలరాం ఆమె ప్రశ్నకి ఏం జవాబు చెప్పడమా అన్న డైలమాలో పడ్డాడు. ఇంతలో ఒక భీమకాయుడు వచ్చి అమాంతం వాసంతి ప్రక్క ఖాళీగాఉన్న సీటులో కూర్చున్నాడు. అంతేకాదు, అసలే బెదురు బెదురుగా ఉన్న మా బలరామ్‌ని ఇంకా హడలకొడుతూ నఖశిఖపర్యంతం పరీక్షించ సాగాడు. దబ్బతో మావాడు కంగారెత్తిపోయి శూన్యదృక్కులతో వాసంతికేసి చూశాడు.

ఆ భీకరమూర్తి "ఎవరీవ్యక్తి?" అని వాసంతిని ప్రశ్నించాడు. వాసంతి మా బలరాంకేసి కొంటెగా చూస్తూ "ఈయన బలరాంగారని మా కాలేజిమేట్" అంటూ వాణ్ణి తనతండ్రికి ఇంట్రడ్యూస్ చేసింది.

వాసంతి తండ్రి భీమారావు అతినిర్లక్ష్యంగా, మావాణ్ణి బెదిరిస్తున్నట్టు "అలాగా!" అన్నాడు. తరవాత వాసంతితో "ఫరవాలేదు. నా గాజాతి నాయకుణ్ణొకణ్ణి తుపాకితో కాలుమీద కాల్చానని చెప్పాను జ్ఞాపకముందా? ఈ బలరాం ఎవరో వాడిలా ఉన్నాడు. అయితే వాడు కొంచెం ఎరుపు ముక్కుకి కొద వుంటుంది అంతే తేడా."

మా బలరాం ఉలిక్కిపడి, "కాల్చేశారా! ఎందుకు?" అని అడిగాడు.

"పెద్దమనిషి తరహాగా ప్రవర్తించకపోడం వల్ల."

మావాడు కొంచెం కంగారుగానే, "ఆ దెబ్బతో వాడి తెగులు కుదిరి పెద్దమనిషి తరహానిగూర్చి ఒక పుస్తకం వ్రాసేసి ఉంటాడు" అన్నాడు వెకిలిగా నవ్వుతూ.

భీమారావు గగ్గయ్య పోజులో ఇంకా నిర్లక్ష్యంగా మావాడిచేతికి తన విజిటింగ్ కార్డు అందించాడు.

"నిస్సందేహంగా వ్రాసే ఉంటాడు. సరే, ఇందులో నా ఎడ్రసు ఉంది. ధైర్యముంటే ఏరోజేనా మధ్యాహ్నం మా ఇంటికి రావచ్చు. పెద్ద పులి చర్మాలు, పులి తలకాయలు-గోళ్లు, దుప్పికొమ్ములూ ఇత్యాది వాటిమీద మోజుంటే తప్పకుండా రావచ్చు."

నిజానికి మా బలరాంకి అటువంటి వస్తువులంటే ఎంతమాత్రం మోజులేదు. అడవులు-అడవి జంతువులు-వేట-వేటగాడు-తుపాకి ఇత్యాది శబ్దాలే మావాడికి పనికిరావు.

ఇంటర్వల్ అయిపోయింది. మావాడికి పిక్చర్‌మీద ఆసక్తి ఎప్పుడో నశించింది. వాడిని అప్పట్లో ఎదుర్కొన్న సమస్య ఒకటే-వాసంతి ప్రేమని పొందడం ఎలా? భీమారావు అనే ఈ విలన్‌ని ఎలా టాకిల్

చెయ్యడం ?

మా బలరాంని గూర్చి ఎక్కువగా చెప్పడం నాకిష్టంలేదు. అయితే వాడు అతి స్వల్పకాలంలో అద్భుతఫలితాన్ని సాధించగలిగాడని మాత్రం ఒప్పుకుతీరాలి.

ఒకనాటి సాయంత్రం వాడు తిన్నగా వాసంతి ఇంటికివెళ్లాడు. అదృష్టవశాత్తు ఆమెతండ్రి ఊళ్ళోలేడు. వాడు అతి ధైర్యంగా వాసంతి చేతిని తనచేతిలోకి తీసుకుని తన ప్రేమని వ్యక్తపరిచేశాడు.

కొంతసేపటిదాకా అంతా బాగానే నడిచింది. వాసంతి పెద్దప్రయత్నమేం చెయ్యలేదు. నాకలలోని ప్రేమికుడవు నువ్వే అని ఒప్పుకుంది.

ఆ తరువాతే ఆమె అసలు విషయానికి వచ్చింది.

వాసంతి తన విశాల నేత్రాల్లో నీళ్లు తిరుగుతూండగా "లాభంలేదు- మానాన్న ఈ పెళ్ళికిచస్తే ఒప్పుకోరు" అంది.

బలరాంకి అర్థంకాలేదు- "ఎందుచేత ? నావిషయంలో ఆయనకి గల అభ్యంతరం ఏమిటి ?" అని అడిగాడు.

"చెప్పలేను - కాని నీసంగతి వచ్చినప్పుడల్లా ఆయన, 'ఆ బుర్ఖుదిల్' అంటున్నారు."

"బుర్ఖుదిల్ అంటే ?"

"విడబరచి చెప్పడం కష్టం — ఆయన అసహ్యించుకునే ఏ జంతువుపేరో ఐ ఉంటుంది. నువ్వు బాల రచయితవని ఆయనకి తెలియడం ముప్పొచ్చింది."

"బాల రచయితవంటి సరళమైన, పరిశుద్ధమైన స్వభావంగల యువకులింకెవరున్నారు ఈ ప్రపంచంలో ?" అంటూ మా బలరాం ఛాలెంజి చేశాడు.

"అవును. నాకుతెలుసు. కాని మా నాన్న మిలటరీ ఉద్యోగస్థుల్నీ, ఇంకా ఆ వృత్తికీ, అటువంటి వృత్తులకి చెందినవాళ్లనీ గౌరవిస్తారు."

"నేను ఒక సుప్రసిద్ధ డిటెక్టివ్ రచయిత వద్ద ఎప్రెంటిస్‌గా పనిచేస్తున్న సంగతి నీకు తెలియదనుకుంటాను."

వాసంతి సందేహిస్తూనే "అయివుండొచ్చు కాని—" అంటూ నసిగింది.

మా బలరామ్‌కి చికాకు పుట్టుకొచ్చింది— "ఎందుకొచ్చిన గొడవ! ఇవన్నీ పాతకాలపు సంగతులు. ఇరవై ఏళ్లక్రితం తల్లిదండ్రుల అభిప్రాయప్రకారం పెళ్ళిళ్ళు జరిగేవి. అదంతా ఇప్పుడు సాగదు."

"అవును-అయితే దురదృష్టవశాత్తూ మా నాన్నకి ఈ విషయాలన్నీ తెలియవు."

బలరాం గట్టిగా అరిచాడు, "ఈ పెద్దవాళ్ళెప్పుడూ ఇంతే! అనవసర విషయాల్లో జోక్యం కలగజేసుకుంటారు. చల్లగా ఎక్కడికేనా పారిపోదాం. పెళ్లి చేసుకుందాం. తరవాత మెల్లిగా ఉత్తరం రాయచ్చు మీ నాన్నకి."

వాసంతి ఒళ్ళు ఒక్కసారిగా గగుర్పొడిచింది. ఆమె, "అమ్మో! ఇంకేమన్నా ఉందా? మన్ని వేటాడేస్తారు. నీకు మానాన్న సంగతి తెలియదు. ఉత్తరం అందిన క్షణం మనం ఎక్కడుంటే అక్కడికి వచ్చేస్తారు. ఒక్క దెబ్బని నిన్నూ నన్నూ—ముఖ్యంగా నిన్ను పైకెగరేసి క్రిందికి పడిలేస్తారు. ఇంక మన హనీమూన్ నాశనమై పోయిందన్నమాటే!"

మా బలరాం ఎంత మాత్రం కంగారుపడలేదు. ఆలోచించాడు. "మనం చెయ్యవలసిందల్లా ఒక్కటే కనిపిస్తోంది. నేను మీ నాన్నని కలుసుకుని మాట్లాడుతాను. ఆయనకి నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తాను. ఆయన ఇప్పుడెక్కడున్నారు?"

"విల్లివాకంలో హరిప్రసాద్ అని జమీందారు ఒకాయన ఉన్నాడు. మా నాన్న స్నేహితుడు. నాలుగు రోజులు ఉండి రావడానికి అక్కడికి వెళ్ళారు."

"అయితే ఇంకేం? హరిప్రసాద్ గారితో నాకు బాగా పరిచయంఉంది. అప్పుడప్పుడు వస్తూ ఉండమని కనిపించినప్పుడల్లా అంటూంటారు. వెంటనే వెళ్తాను. మీ నాన్నకి నా సంగతి బాగా తెలిసేట్లా చేస్తాను చూడు. సమయం చూసి అసలు సంగతి అడుగుతాను. పని జరగకపోయినప్పుడు చూస్తాను."

"కాని బలరాం-జాగ్రత్త సుమా అసలే నువ్వు మెత్తని వాడవు. అందులో నూ చాలా మొహమాటస్తుడివి. మా నాన్న ధాటికి నువ్వు తట్టుకోలేవేమో?"

"ప్రేమ ఎంతైనా చేయిస్తుంది - చూస్తూ ఉండు."

"అంతేనంటావా? నాన్న సంగతి నీకు తెలిసిందే కదా. ఏదేనా సిమ్యులెంట్ - ఏ ద్రాక్షాసవంలాంటి టానిక్కైనా నీ వెంట ఉండడం మంచిదేమో. మా నాన్న వంటివాణ్ని ఎదుర్కోడానికి వెళ్ళేటప్పుడు అటువంటిదేదేనా వెంట తీసుకు వెళ్ళమని నా సలహా."

మా బలరాం కొంచెం ఆలోచించిన తరువాత, "నిజమే. నీసలహా అమూల్యమైనది ఆ ప్రకారమే చేస్తాను. అయితే నేను వెళ్లినా మరి."

"సరే కాని నన్ను మరిచి పోతావేమోనని నాకు భయంగా ఉంది."

"ఎంతమాట! నిన్ను ఎడబాసి ఉన్న ప్రతి క్షణం నీ సుందరరూపం నా కళ్లముందు నాట్యం చేస్తూనే ఉంటుంది. అయితే ఒక్క సంగతి—"స్వర్ణమేఖల" క్రొత్త రచన "పప్పులో విషం" నావెంట పట్టుకెళుతున్నాను. అప్పుడప్పుడు అది చదువుతూ ఉంటాను. ఆ మిగిలిన టైమంతా మాత్రం...అన్నట్టు 'పప్పులో విషం' చదివావా?"

"ఇంకా చదవలేదు. ఇందాకా బజారి నుంచి వస్తూన్నప్పుడు పుస్తకంమాత్రం కొన్నాను. నువ్వు లేనప్పుడు ఆ పుస్తకంతోటే గడపాలి. త్వరగా వచ్చేస్తావుగా"

"ఓ, పని ఐపోతే అక్కడ ఇంకొక్క క్షణం ఉండను. ఇంక నేను వెడతాను. "తెగిన ముక్కు రహస్యం"లో డిటెక్టివ్ మేఘనాదరావు ఎట్టి వ్యతిరేక పరిస్థితుల్లో ప్రభాకుమారిని పెండ్లాడాడో గుర్తుంచుకో. ఇద్దరు దారుణహంతకుల్ని-ఒక పూరి బందిపోటు ముఠానీ అతను ఆ అమ్మాయికోసమే, అవలీలగా జయించాడన్నది కూడ నువ్వు మరిచిపోకు."

ఇలా అంటూనే మా బలరాం తొందరగా పరిగెత్తాడు.

వాడు భోజనంవేళకు విల్లివాకం చేరుకున్నాడు. హరిప్రసాద్ స్వాగతమిచ్చాడు. వాసంతి తండ్రి భీమారావుకాక ఇంకొక పొడుగుపాటి యువకుడుకూడ జమీందారు అతిథిగా వచ్చాడు. పేరు మురళీధర్. ఈ మధ్యే పోలీస్ ఇన్స్పెక్టర్‌గా రిక్రూట్ అయాడు.

భీమారావుని ప్రత్యక్షంగా చూడ్డంతో మాబలరాంయొక్క ఉత్సాహమంతా ఒక్కసారి చల్లారిపోయింది. ఆ రోజున సినిమా హాల్లో చూసినప్పుడు భీమారావు గగ్గయ్యని మరిపించాడు. ఇప్పుడు గగ్గయ్యని మరిపించడమే కాక, దొమ్మేటిని జ్ఞాపకం చేస్తున్నట్టు కనిపించాడు. అతనికితోడు ఈ ఇన్స్పెక్టరొకడు.

భోజనాలుకాగానే బలరాం తన గదిలోకి వెళ్ళిపోయాడు. సూట్‌కేస్‌లోంచి ద్రాక్షాసవంసీసా తీశాడు. ఒకదాని తరవాత ఒకటి చొప్పున నాలుగు గ్లాసుల షరబత్ కలుపుకుని త్రాగేశాడు. అలా చెయ్యడంలో వాడి ఉద్దేశ్యం భీమారావు గదికివెళ్లి వాసంతి విషయం వెంటనే తేల్చేసుకోడానికి తగిన ధైర్యం, ఉత్సాహం కలిగించుకోడమే.

వాడిఉద్దేశ్యం ఎంతవరకు నెరవేరిందో చెప్పడం కష్టం. అయితే లేని ఆవేశం ఏదో తెచ్చుకుని వాడు పెదపెద్ద అంగలతో భీమారావు గదికేసి పరిగెత్తాడు. భీమారావు మంచంమీద పడుకుని అతిశ్రద్ధగా ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. అట్టమీది పేరుచూసి మావాడు అకస్మాత్తుగా స్తంభించిపోయాడు. భీమారావు 'స్వర మేఖల' క్రొత్త రచన 'పప్పులో విషం' చదవడంలో మగ్నుడై ఉన్నాడు.

మాబలరాం ఒక్క దెబ్బతో ఉగ్రుడైపోయాడు. గట్టిగా అరుస్తూ "ఎంతదారుణం ఎంతసాహసం! నన్నడగకుండా నాపుస్తకం తీసుకుని చదవడానికి మీ కెన్ని గుండెలున్నాయి!" అన్నాడు. భీమారావు పుస్తకం కొంచెం క్రిందికిదించి మావాడికేసి కోపంగా

(47 వ పేజీ చూడుడు)

ఆంబలి జుర్రాడు. అప్పుడే వూరంతా ప్రాకిపోయింది పుల్లయ్యకి రాజిగాడికి యీ వేళ యేదో గలాటా వుందని. బుర్రలు పగుల్తాయని కొందరు అనుమానపడ్డారు. మొదట వెళ్ళటం మానివేస్తే అనుకున్నాడు మీసాలు తీసేసానేమోనని అనుమానపడ్డాడు. ఇన్ని కబుర్లాడి 'ఛా'సస్తే సస్తాను. పిరికిపందనై పోతానా? మల్లునాయుడి కొడుకు, మాట అన్నాడంటే జరిపించుకోవలసిందే! పెజల్లో ముఖం నిటారుగా చూపించవలసిందే!

చంకన బాణాకర్ర పెట్టాడు. పోతులను విప్పి, నాగలి భుజాన వేశాడు. వెనువెంట కొడుకు వున్నాడు-నీలి మౌనంగా యీపనులన్నీ చేస్తున్న భర్త వేపు చూస్తోంది. పుల్లయ్య పెళ్లాం వేపు చూడలేదు. సరే! బయలుదేరాడు. ఇంట్లో మంచంమీద పిల్ల కెవ్వున కేకలు వేస్తోంది. ముసలమ్మ మూలుగుతూనే మనుమణ్ని పట్టుకోబోతే జుత్తు పీకి, కొట్టి మరీ విడిపించుకొని అయ్య వెంట పడ్డాడు. నీలి మొగుడు యేమంటాడనో చూసింది. మాటాడకుండా వెళ్లిపోతున్న వాని వెంటపడి వెనకనించి చంకలోని బాణాకర్ర పట్టుకొంది. వెనుతిరగబోతే నాగలి పూడు నీలితలకి టక్కున తగిలింది. ఆమె కళ్లవేపు చూశాడు-కర్ర వదలి ముందుకు నడిచాడు. ముందుకు అడుగులు వేస్తున్నాడేగాని కళ్ళు వెనుకే వున్నాయ్.

పొలంగట్టు చేరాడు. తనచిన్నతనంనుంచీ యీగట్టు తనదే అనుకున్నాడు. గొడ్లు పిల్లనూ, పందెంపోతుకూ. పశువులకుయెత్తుగా యీ గట్టుమీద పెరిగినగడ్డికోసి మేపేవాడు. తనలా తన కొడుకూ కోసి మేపుతాడనుకుంటే, ఇప్పుడిలా వచ్చింది. తన తల్లిదండ్రీమీద యెంత మమకారమో యీ భూమిని చూస్తే అంతకు రెండింతలు—ఇలాంటి మన్ను తనది కాదట!

నాగలి దించాడు. కొడుకు చిన్న బెత్తాం పట్టుకొని పోతులను ఆపాడు. కాడికట్టాడు పొలం తూర్పు దిక్కుకు తిరిగి నాగలి మొన పెట్టాడు. ఇంతలో పీసపరుగెత్తుకొచ్చాడు. "అయ్యా ఆలు మందలు మందలు కర్రలు పట్టుకొస్తున్నార్రా? నా మాట విను పుల్లిగా పదరా యెళ్లిపోదాం...వచ్చేస్తున్నారు... అదిగోరా తోటదాటి పోనారు...అదిగోరా వచ్చేస్తున్నారు నాయనా...నా నాయనా పుల్లిగా—నీ కాళ్ళు పట్టుకుంటానురా...! నాయనా........"

పీస భయంతో అలసి పోతున్నాడు; సొలసి పోతున్నాడు. ఇందులో ఒక్కమాటా వినిపించుకోనట్లుగా పుల్లయ్య పొలం దున్నుకుంటున్నాడు. వాళ్ళువచ్చేశారు... అదిగో ఒకరు యిద్దరుకారు...పొలం, చుట్టుముట్టేశారు. పీస ఆతృతగా "వచ్చార్రా! ఒక్కడినికొట్టడానికి...యిందరు...కర్రలు పట్టుకరావాలా? మీరంతా మనుసులేనా? న్యాయం వూళ్ళో లేదు—అడవిలోకి యెళ్లిపోయింది!"

రాజిగాడు పొలంలో కాలుపెట్టి పీసను యీడవబోతే పీస తప్పించుకొని మల్లుని యెతుకొని బయటకు పోడానికి వచ్చాడు. మల్లుయేడుస్తూ తాతినుకొట్టూ విడిపించుకున్నాడు. ఆచిన్న గోచి పాత వూడిపోయింది. ముచ్చట గొల్పుతోంది. గోచీ సర్దుకొంటూ మళ్ళీ అయ్య వెంట పడ్డాడు. రాజయ్య పీసను పొలం అవతలకు తోసివేశాడు. అవతలనుంచి పీస కేకలు వేసున్నాడు. నాయనా పుల్లిగా...తొందర పడకు?

రాజిగాడు పోతులు యెదరగా వెళ్ళి ఆపాడు. పుల్లయ్య పోతుల్ని అదిలించాడు. అవి ముందుకు పోబోతుంటే కర్రలు పట్టుకు మరి యిదరు ముందుకు వచ్చారు. పోతుల నాపి కన్నెలను విప్పేశారు. పుల్లయ్య పళ్ళు బిగబెట్టాడు. చుట్టూ ప్రజని తను చూడలేదు. ఒళ్ళంతా రాజుకుపోయింది. కళ్లు మండుకు పోతున్నాయ్. ఆ యెండలో తల జివ్వున పొడుస్తోంది. కోపంతో మసకలు దేరిన కళ్ళతో పోతులు విప్పిన రాజిగాడి వైపు చూశాడు. కళ్ళూ మసకలు కమ్మాయేమోనని కళ్లు తుడుచుకున్నాడు. ఇంకా ఆకంటికి నీలే కనిపిస్తోంది...యేమిటి? నాపోతు లిప్పింది రాజిగాడు కాడా? నీలా?...నీలమ్మ...

యెక్కడలేని పిరికి సహనం బాగా నిండిపోయింది—మల్లువేపు చూడగానే మరంతగా అసహాయుడై పోయాడు. చేతిలో కర్రలేదు. కర్రవుంటే పళ్ళూన్నా తను కొట్టేవాడు.

ఆస్థలం విడిచి వెళ్ళని పోతులకు గటి దెబ్బలు కర్రతో రాజిగాడు వెయ్యడంతో పొలం బయటకు పరుగులెత్తాయ్. మల్లుకు పౌరుషం వచ్చింది. "యెవడవురా...మా పోతుల్ని బాదావు?" అంటూ చేతిలోని బెత్తంతో రాజిగాడ్ని కొట్టాడు. రాజిగాడు కోపంతో మల్లును పొలం బయటకు యీడ్వబోతుంటే గటిగా రాజిగాడి తొడ కరిచి విడిపించుకొని అయ్యదగ్గరకు పరుగెత్తాడు.

రాజిగాడు వుగ్రుడైపోయాడు; నాగలి విసిరేస్తూ "పొలంనుంచి కదుల్తావా లేదా" అంటూ ఒక తిట్టువిసిరాడు.

పుల్లయ్య సర్వనాడులూ విజృంభించాయ్! ఒక్క ఎగురు ఎగిరి సింహంలా వాడిమీద వురికిపడబోయాడు. కాని ఆ గెంతడంలో యేదో అసహాయత...కాలుజారి దున్నిన భూమిలో చారబడిపోయాడు. అంతలోనే లేచి పరుగునవెళ్ళి మీద పడబోయాడు. ముగ్గురు అడ్డగా కర్రలు పెట్టూ "ముందుకు అడుగేశావంటే తల పగులుతాదన్నా"రు.

అలా నిల్చోని పుల్లయ్య ఆ కర్రలమధ్యనుంచి చూశాడు. యెదురుగా యెందరో ఉన్నారు. రాజిగాడు కూడా వున్నాడు. కాని వాళ్ళందరూ కనబడలేదు—యెవరది? నీలి... నా నీలి... నా నీలి నా సంపబోయాను?

ఆ ముగ్గర్లో యిద్దరు తన రెండు చేతులూ పట్టుకున్నారు. కొడుకు నింకొకడు పట్టుకున్నాడు. రాజిగాడు చెప్పినట్లు బయటికి యీడ్చుకవసుంటే ఆ పొలంమీద తండ్రీ కొడుకు లిద్దరూ రాలి మన్నును ముద్దు పెట్టుకుంటూనే పొలం అవతల పడ్డారు. పరుగెత్తి దగరగావచ్చిన పీస పుల్లయ్యకంటిలో నీరుచూసి "నాపుల్లిగా...నివ్వా నాయనా యేడుస్తున్నావ్? పులి, పిల్లి అయిపోయిందా తండ్రీ! యేంగతి వచ్చిందంటూ" అని నెత్తి బాదుకొని గట్టిగా బోల బోలా యేడ్చేశాడు. ★

[ఇంకా వుంది]

# పప్పులో విషం

(9-వ పేజీ తరువాయి)

చూశాడు, "నాగదిలో నీకేంపని?" అని వాణ్ణి ప్రశ్నించాడు. మా బలరాం తన విషయంలో జరిగిన ఈ అన్యాయంయొక్క అంతు కనుక్కోడానికే నిశ్చయించుకున్నాడు, "ఇంత అన్యాయమా! నేను బోలెడు డబ్బుపెట్టి డిటెక్టివ్ నవలలు కొనుక్కోడం చూసే చూడ్డంతో అంతా విరుచుకు పడడం — ఎవరో ఒకరు చూసిందాన్నల్లా ఎగరేసుకుపోతూండడమూనా?"

"ఏమిటబ్బాయి, ఈగొడవంతా? ఇది మా అమ్మాయి పుస్తకం. రైల్లో చదువుకుందామని తెచ్చుకున్నాను."

మా బలరాంకి అప్పుడుకాని జ్ఞాపకం రాలేదు.

ఇది వాసంతి పుస్తకమా! అయితే, మరి—తనపుస్తకం? ఇప్పుడు గుర్తొస్తోంది. రైల్లో పుస్తకం చదువుతూ కూర్చున్నాడు. విల్లివాకం స్టేషన్ వచ్చేసింది. తనకి తెలియనే లేదు. తీరా రైలు కదిలే టైమ్‌కి కాని తనకి స్పృహరాలేదు. చటుక్కున దిగేతొందరలో పుస్తకం కాస్తా రైల్లో ఉండిపోయింది. అరరే, ఎంత పొరపాటు జరిగింది! మావాడు కంగారు పడుతూ భీమారావుతో, క్షమించండి అన్నాడు.

"ఇంతకీ నాగదిలోకి నువ్వెందు కొచ్చినట్టు?"

"ఎందు కొచ్చానంటారా?"

"అవును."

"నిజమే-అలా అడిగే అధికారం మీకు

లేకపోలేను."

"ఇదిగో, మూడోసారి విన్న దుసుతున్నా ఈగదిలోకి నువ్వు రావలసినపనేమొచ్చింది?"

మావాడు నిజానికి చాలా కంగారే పడ్డాడు. ఏం చెప్పాలో తోచక కళ్లుమూసుకున్నాడు. అయితే అప్రయత్నంగా మావాడి నోట్లోంచి ఒక ప్రశ్న హఠాత్తుగా బైటికొచ్చింది

"భీమారావుగారూ, మీరు రిటైర్డు మిలిటరీ ఆఫీసర్ కదూ?"

"అవును - లెఫ్టినెంట్ కర్నల్ ని."

"మీరు ఉద్యోగధర్మంలో చాలాదేశాలు తిరిగారు కదూ?"

"అవును-అయితే?"

"దయచేసి ఒక్క విషయం సెలవిస్తారా? ఆ విధంగా దేశదేశాలు తిరిగే సందర్భంలో మీరొక విషయం తెలుసుకునే ఉంటారు, ప్రేమ అనేది ప్రపంచమంతా వ్యాపించి ఉందనే దారుణ సత్యాన్ని గూర్చే మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. ప్రేమ అనే దానికి దేశకాలాలతోటి, జాతిమతాలతోటి, వాతావరణంతోటి ఎట్టి సంబంధం లేదన్న విషయం మీరు గుర్తించే ఉంటారు. జీవజాలమంతా ఆ ప్రేమయొక్క అద్భుతప్రభావానికి వశపడి ఉంటుందనే వాస్తవాన్ని మీరు గ్రహించే ఉంటారు.

"అడవి మనిషయేది నవనాగరికుడయేది, లక్షాధికారయేది భిక్షాధికారయేది ప్రతీవాడూ తన అర్ధాంగిని ఎన్నుకోడంలో అతి శ్రద్ధ వహిస్తాడన్న విషయం మీరు కనిపెట్టే ఉంటారు. అటువంటి పరిస్థితిలో మరి నాబోటి కిశోర రచయిత మాత్రం తన జన్మహక్కుని సాధించబూనడంలో తప్పేముంది చెప్పండి. మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను."

★

(మిగతా పైవారం)

## జుగుప్స

(15 వ పేజీ తరువాయి)

అన్నాడు మురళి.

"వండర్ ఫుల్! ట్రెమెండస్! ఒరేయ్ మురళీ! నిన్ను వెంటనే ఆంధ్రా యూనివర్శిటీ "సైకాలజీ ప్రొఫెసర్"గా వేయమని రేపే రిజిస్ట్రారుకు రాస్తాను"- అంటూ నవ్వుతూ బయలుదేరాడు.

తొమ్మిది గంటలు దాటింది—

"అనుభవమైతే గాని అర్థము కాదోయ్ బ్రదర్! ఏదో ఒకరోజు నువ్వు నన్ను క్షమార్పణ కోరవలసి వస్తుంది" అన్నాడు మురళి.

ఆ యింటికి వెళ్లాడు— గేటు తీసుకొని లోపలికి వెళ్లాడు. తలుపు తట్టాడు. సమాధానము రాలేదు. కిటికీలోనుంచి మిణుకు మిణుకు మంటున్న దీపం కన్పించింది. కిటికీలోనుంచి తొంగిచూసేసరికి ఆమె కిటికీ దగరగా తూలిపోతూ వచ్చి, తన్ను చూసి ఆశ్చర్యపోయింది—

'డాక్టర్ !'—

"అవును నేనే! మీకు యింజక్షన్ ఇచ్చి వెళ్దామని వచ్చాను. తలుపు తీయండి.

"వద్దు డాక్టర్! నాకు యింజక్షన్ వద్దు, వెళ్లిపొండి. ఆయన ఇంట్లోలేరు. ఆయన, ఈ సమయంలో మిమ్మల్ని యిక్కడచూస్తే చాలా ప్రమాదం. మీకు ఎంతయినా పుణ్యముంటుంది. దయచేసి వెంటనే వెళ్లిపొండి" అని నమస్కరించింది.

సత్యం ఆమెను నిశ్చలంగా చూశాడు. ఏడ్చి ఏడ్చి ముఖమంతా కందిపోయింది. చంపలమీద కన్నీటి చారలు అస్పష్టముగా కనిపించాయి. భయంతో చెదిరి వణికిపోతుంది. ఆమె ఆ ఆకారం సత్యానికి మతిపోగొట్టింది. వెనక్కు తిరిగాడు—

అంతవరకు ఎక్కడికో వెళ్ళిన సుబ్బారావుగారు ఎదురుపడ్డారు—!

"ఓ!...డాక్...ర్! ఎక్కడికి వచ్చారు?" తన కోపమంతా కక్కేశాడు సుబ్బారావుగారు.

"మీ భార్యస్థితి సాయంత్రం చాలా ప్రమాదస్థితిలో వుందిటకాదా? అందుకని మళ్లీ యింకో యింజక్షన్ ఇచ్చి వెళ్దామని వచ్చాను."

"అందుకని ముందుగా చెప్పకుండా రావటం మీ తరహాకాబోలు-అందులోనూ రాత్రిళ్లు..." ఆయన కోపం తగ్గలేదు—

సత్యానికి పరిస్థితి అర్థమయింది. స్నేహితుని అభిప్రాయమూ, కిటికీలోనుంచి ఆమె మాట్లాడిన రెండుక్షణాల మాటలు—సుబ్బారావుగారి యీ కోపం—అంతా ఒక్కసారి సినిమారీలులా తిరిగింది సత్యం మనస్సులో.

"క్షమించాలి! తెల్లవారితే పండగ! నా వివాహం జరిగినతర్వాత యిదే మొదటి పండుగ. ఇంట్లో పనివుండటంవల్ల ముందుగానే తెలియపర్చటానికి వీల్లేకపోయింది. తీరావచ్చి చూసేసరికి తాళం వేసివుంది. వెళ్లిపోతున్నాను. ఇంతలోకే మీరూ వచ్చారు. ఇవాళ మీ భార్యవున్న స్థితికి ఆమె కదలకూడదని చెప్పానే! ఎక్కడికి తీసుకెళ్లారు? ఆస్పత్రికా?" అన్నాడు సత్యం ఆమెను చూడనట్లుగా.

అప్పటికి ఆయనగారు ఓవిధంగా శాంతించాడు. తలుపుతీశాడు. ఇంకేమి అడగలేదు. మాట్లాడకుండా యింజక్షన్ చేసి యింటిదారి పట్టాడు సత్యం. తన మనస్సు స్తిమితంగా లేదు. భార్య లోపలవుండగా తలుపు తాళం వేసి భర్త బయటకు వెళ్లాడు. ఈ మాటే దారిలో అనేకసార్లు అనుకొన్నాడు. తనతో మురళి చెప్పినమాటలు—ఆమె ఆవేదన—ఆమెభర్త కోపం—ఇవే ప్రత్యక్షమయాయి అతని ఎదురుగా. తన దాంపత్యాన్ని వారి దాంపత్యంతో పోల్చి చూసుకొన్నాడు సత్యం—అతని గుండె చెఱువయిపోయింది—ఇంటికి చేరేవరకు అతనికి మతిలేదు. ఎలాగో యిల్లుచేరాడు.

తిన్నగా మేడమీదకువెళ్లాడు. తన గదిలో లైటువేసి చూసేసరికి మంచంమీదనుం-లేచినది ఎవరో తెలుసుకోవటానికి ఆట్టేసేపు పటలేదు. "మీతో ఒకటి మాట్లాడాలి!" అంది సరోజ ఏడుసూ! అప్పటి సరోజ రూపానికి—యిందాక తను యింజక్షన్ చేయటానికి వెళ్ళిన ఆమె రూపానికి ఏమి తేడా కన్పించలేదు సత్యానికి. "ఇటువంటి భర్తతో జీవించేకంటే మరణమే మే"లని ఆమెకుమల్లే యీ సరోజ కూడా భావిస్తోందా? ఇంక తను భరించలేకపోయాడు - తన కన్నీళ్ళ మధ్య సత్యం ముఖభావాల్ని గ్రహించలేకపోయింది సరోజ— అతని స్పర్శమాత్రం గ్రహించగలిగింది - అల్లాగే అతని చేతులలో వాలిపోయింది-ఇద్దరి నోటి నుంచీ ఒక్కమాట కూడా పెగల్లేదు—

కింద, భోజనం వడ్డించటానికి సత్యం కోసం ఎదురుచూస్తోంది అతని తల్లి. కొంతసేపటికి సత్యం వచ్చి కంచంముందు కూర్చున్నాడు - తల్లి వడ్డించబోయింది - 'నువ్వుండమ్మా! అదొస్తుంది' అన్నాడు సత్యం.

అందరూ సత్యంవైపు చాలా ఆశ్చర్యంగా చూశారు. ఇన్నాళ్ళనుంచీ లేని ఆప్యాయత అకస్మాత్తుగా యీ అర్ధరాత్రి ఎల్లా పుట్టిందా? అని— కాని - సత్యం మనస్సు ఎంత మారిందో వాళ్ళకం కాలేదు—"మీరుండండి అత్తయ్యా! నే వడ్డిస్తాను" అంటూ వచ్చింది సరోజ.

భోజనానంతరం సతీపతులు పడకగదిని చేరారు. లోపల ఏం మాట్లాడుకొంటున్నారో తెలియకపోయినా, యిద్దరూ లోపలికి వెళ్ళటం చూసి, సంతోషించారు అంతా. ఇన్నాళ్ళకైనా భగవంతుడు వాళ్లను కలిపాడుకదా అని—

"చివరకి నేనేకదూ నెగ్గాను" అన్నాడు సత్యం.

"అవునవును. ఇంకా చెప్పారు. నేనే అంత పిచ్చిదాన్ని పాపం! ఎల్లా అయినా మీరు నా పాశాన్నుంచి తప్పించుకోలేకపోయారు. నేనే నెగాను" అంది సరోజ.

"ఉత్త డబాయింపు. నేనే నెగ్గాను"

"ఉహూ! నేనే"

"సరి సరి - పడుకో - మళ్ళీ తెల్లారకట్టే లేపేస్తారు - తలంటుకోవటానికి"

"మీరు ఓడిపో............" అంతకు మించి మాట్లాడటానికి వీలులేకుండా ఆమె పెదవులను తన పెదవులతో మూసివేశాడు సత్యం.

★

# పప్పులో విషం

(గతసంచిక తరువాయి)

"నువ్వు ఉత్త చవటలా ఉన్నావబ్బాయ్.

"మీదృష్టిలో నేను చవటనై ఉండొచ్చు. అంతమాత్రంచేత మీ అమ్మాయి వాసంతిని నేను ప్రేమించాననే వాస్తవాన్ని మీరెలా కాదనగలరు ?"

భీమారావు ఉగ్రుడై 'ఏమిటీ, అన్నావ్?' అన్నాడు.

"ఎప్పుడు?" అని ఎదురు ప్రశ్నించాడు మావాడు.

"ఇప్పుడే—మీ అమ్మాయి వాసంతి... అంటూ ఏదో కూశావ్"

"అదా? ఒక అమ్మాయి ఉందిలెండి—విశాలమైన నల్లటి కళ్ళు, ఒడ్డూ పొడుగూ సమానంగా ఉంటుంది. పొడుగుపాటి ఒంపులు తిరిగిన జుట్టు. ఆ అమ్మాయి పేరు వాసంతిలెండి. మేం పెళ్లి చేసుకోబోతున్నాం. ఆమె తండ్రి ఒప్పుకోడమొక్కటే తరువాయి."

"హూఁ" అంటూ భీమారావు ఒక్కసారి హుంకరించాడు.

"అందులోనే ఉందబ్బాయి కిటుకంతా"

"అంటే మీ రొప్పుకోరన్న మాట!"

"ఒప్పుకోను. ముమ్మాటికీ ఒప్పుకోను."

"అంతే నంటారా?"

"ఆహా. అంతే."

"దెబ్బతో మా బలరాం ఉత్సాహమంతా చచ్చిపోయింది. వాడు నిలువునా నీరైపోయి వచ్చినత్రోవనే తన గదికి చేరుకున్నాడు. ఇంతలో హఠాత్తుగా ఒక సంగతి గుర్తొచ్చి వాడి హృదయం ఒక్కసారిగా ఉప్పొంగింది. ఏది ఎలా పోయినా, "పప్పులో విషం" ఇంకా మూడువంతులు చదవడం మిగిలే ఉంది.

రైలు విల్లివాకం స్టేషన్‌కి చేరుకునేటప్పటికి మా బలరాం సరిగా డిటెక్టివ్ సోమదత్ భోజనాలగదిలో ఫ్రిజిడేర్ తెరిచి లోపలికి తొంగి చూసే ఘట్టందాకా వచ్చాడు. డిటెక్టివ్ అలాచూసి ఒక్కసారిగా గుడ్లు పెద్దవిచేసి నోరు వెళ్ళబెట్టి మూర్ఛపోయే పర్యంతం అవుతాడు 'వాలకాన్ని బట్టిచూస్తే నవల చాలా అద్భుతంగా ఉండేట్లా ఉంది' అయితే తను పుస్తకం రైల్లో మరిచిపోయిన సంగతి వాడికి వెంటనే గుర్తొచ్చి నిలువునా జారిపోయాడు. అప్రయత్నంగా వాడి లోంచి ఒక పెద్ద నిట్టూర్పు వెలువడింది.

వియోగదుఃఖాన్ని గూర్చి మన కవులు నిజంగా తమ కావ్యాల్లో అత్యద్భుతంగా వర్ణించారు. తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్నవాళ్ళు—ప్రేయసుల్ని ఎడబాసినవాళ్ళు—పిల్లల్ని గోల్పోయినవాళ్ళు-డబ్బునీ, కీర్తినీ, కుక్కపిల్లల్నీ, గొడుగుల్నీ, చెప్పుల్నీ, ఆఖరికి ఫౌంటెన్ పెన్నుల్ని పోగొట్టుకున్న అభాగ్యులు, ఎంతటి మహాదుఃఖసాగరంలో మునకవేస్తారో మన కళ్ళకి కట్టినట్టుగా వర్ణించిన మహాకవులు మనకున్నారు. అయితే, ఒక ఉత్సాహవంతుడైన యువకుడు సగంవరకు చదివి, మిగిలిన సగం రాత్రి పూర్తిచేద్దామనే ఉద్దేశ్యంతో తీరా చూసుకోగా తన డిటెక్టివ్ నవల ఏ రైల్లోనో, బస్సులోనో పోగొట్టుకున్న విషయం బయటపడగా ఆ యువకుడు పడేబాధనీ, యాతననీ వర్ణించిన కవి ఒక్కడూ మనకి కనిపించడు.

మా బలరాం ఎదుట ఒక దీర్ఘమైన రాత్రి అలా వ్యాపించిపరుచుకుని ఉంది.

## నరసింహ

అయితే సుఖనిద్రతో దాన్ని హాయిగా ఉపయోగించుకోవచ్చుననే ఆలోచనే వాడికి తట్టలేదు. వాడు ప్రక్కమీద పడి యిటూ అటూ దొర్లసాగాడు. మా వాడికి వచ్చిన బాధల్లా ఒక్కటే. డిటెక్టివ్ సోమదత్ విచిత్ర ప్రవర్తన ఎంత తలపగలకొట్టుకున్నా వాడికి అర్థంకావడంలేదు. మరి "స్వర్ణమేఖల" వంటి ప్రసిద్ధ రచయితమీద అందరు పాఠకులలాగే మా బలరాంకి కూడ అచంచల విశ్వాసం ఉందాయె. ఏదో పెద్ద ఆశ చూపించి మళ్ళీ అంతలోనే తన పాఠకుల్ని ఒక్కసారిగా నిరుత్సాహపరిచేసే రచయిత కాదతను. తన భార్య పోస్టు చెయ్యమని ఇచ్చిన ఉత్తరం సంగతి హఠాత్తుగా జ్ఞాపకమొచ్చి సోమదత్ అలా తెల్లపోయి చూశాడని చప్పగా ముగించే రకం కాదు. "స్వర్ణమేఖల" స్వయంగా సృష్టించిన డిటెక్టివ్ సోమదత్ భోజనాలగదిలో ఫ్రిజిడైర్ తెరిచి లోపలికి చూసి అలా కంగారు పడ్డాడంటే అందులో తప్పక ఏదో అద్భుత రహస్యం ఇమిడి వుంటుంది. అందులో ఏ తెగిపోయిన [illegible], ఏ తలకాయలేని శవమో నిస్సందేహంగా అతనికి కనిపించి వుంటాయి.

మా బలరాం ఏదో చెప్పలేరాని బాధతో ఒక పెద్ద మూలుగు మూల్గాడు. ఇప్పుడు కర్తవ్యమేమిటి? ఏం చెయ్యడం? పోనీ "పప్పులో విషం" బదులు ఇంకో డిటెక్టివ్ నవలేమన్నా చదువుదామన్నా అటువంటి దానికేం ఆస్కారం లేదు. జమీందారు లైబ్రరీలో వుండే పుస్తకాలన్నీ గాలించి చూసినా ఒక్క డిటెక్టివ్ నవల దొరికే ఆశ లేదు. హరిప్రసాద్ గారి దగ్గర ఏటువంటి పుస్తకాలుంటాయో మా వాడికి బాగా తెలుసు. ఆంధ్రపత్రికా గ్రంథమాల వారి అనువాదాలు, తెలుగు భాషా సమితి వారి సర్వస్వం సంచికలు ఇంకా ఇటువంటివే ఆంధ్ర గ్రంథాలు ఉంటాయి తప్ప ఆ పుస్తకాల వరసల్లో పొరబాటున కూడా నేటి అర్థరూపాయి నవలలు చేరతాయనే ఆశ మా బలరాంకి ఎన్నడూ లేదు.

అందుకే 'ప్రస్తుత కర్తవ్యమేమిటి?' తిరిగి తిరిగి అదే ప్రశ్న వాణ్ణి బాధించసాగింది.

అకస్మాత్తుగా, అనుకోనిదే మా వాడి బుర్రలో ఒక అద్భుతమైన ఆలోచన మెరుపులా మెరిసింది. వాడి ప్రశ్నకి సమాధానం అతి సులభంగా దొరికింది.

అప్పటికే చాలా రాత్రయింది. ఈపాటికి భీమారావు తప్పక పడుకుని ఉంటాడు. అతని ప్రక్కనే టేబిల్ మీద "పప్పులో విషం" పడిఉంటుంది. మావాడు చెయ్యవలసిందల్లా మెల్లిగా అతని గదిలోకి దూరి దాన్ని కొట్టుకురావడమే.

ఆలోచించినకొద్దీ మావాడికి ఈ ఆలోచన చాలా అద్భుతంగా కనిపించింది. వాడింకొక్క క్షణం వ్యర్థపుచ్చలేదు. వెంటనే గదిలోంచి బైటి నడవలోకి వచ్చేశాడు. గబగబా అంగలు వేసుకుంటూ భీమారావు గదికేసి నడిచాడు.

వెనుకముందులు చూడకుండా చటుక్కున గదిలోకి వెళ్ళి లోపలినుంచి మెల్లిగా తలుపులు మూసేశాడు. అతిపరిచితమైన స్థలంలో ఉన్నప్పుడు మనస్సులో కలిగే విచిత్ర భావాలు కదిలించేస్తూండగా వాడు ఒక్క క్షణం అలా నుంచునిపోయాడు. గది అంధకారంగా ఉంది. అయితే ఆగదిలో టేబిల్ ఎక్కడుందో కళ్లుమూసుకునే మా

వాడు చెప్పగలిగే పరిస్థితిలో ఉండడంవల్ల జంకూ గొంకూ లేకుండా తిన్నగా బల్లదగ్గరికి వెళ్ళిపోయాడు.

వాడు చటుక్కున పుస్తకం తీసి జేబులో పెట్టుకున్నాడు. కాని తిరిగి వచ్చేసే తొందరలో టేబిల్ లాంపుకి కనెక్టైఉన్న వైరు వాడి కాలికి తగిలింది. దెబ్బతో టేబిల్ మీది లాంపు ఒకసారిగా పైకెగిరి క్రిందపడి పోయింది. వందప్లేట్లు పగిలిపోయిన చప్పుడుతో లాంపు ముక్కముక్కలై పోయింది.

దొంగల్ని చంపడానికి ఎత్తిన రెండు చేతులూ అలా విడివిడిగా ఉండగానే బ్రహ్మాండమైన ఆ చప్పుడుకి భీమారావు చటుక్కున లేచాడు. వెంటనే స్విచ్ వేశాడు.

మా బలరాం ఊరికే కంగారు పడ్డాడని మాత్రం చెప్పి ఊరుకోడం వాస్తవానికి దూరమే అవుతుంది. వాడికి పదకొండో యేడు దాటిన తర్వాత ఇంతవరకూ ఇటువంటి మహాఘోరం జరగలేదు: పదోయేట గావును వాడోసారి వాళ్ళమ్మ ఉట్టిమీద దాచిన జున్ను దొంగిలించే ప్రయత్నంలో వరసగా ఉట్టిలో ఉన్న పెరుగుగిన్నె—పాలచెంబూ—జున్ను తప్పేలా మొదలైన నాలుగైదు పాత్రల్ని అమాంతం క్రింద పడేశాడు. అప్పటి ఆ అనుభవంతో నేటి అనుభవం కొంతవరకూ సరిపోయినట్లు మా వాడికి అనిపించి ఉంటుందనడంలో ఏం అతిశయోక్తి లేదు.

భీమారావు ఆ పరిస్థితుల్లో హఠాత్తుగా మాబలరాంని చూసి కొంచెంకంగారేపడ్డాడు. ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచే కంఠస్వరంతో "నువ్వా!" అన్నాడు.

మావాడు కొంచెం చిరునవ్వు ముఖంలోకి తెచ్చుకుంటూ, "ఏమండోయ్" అని పలకరించాడు. ఏ బజారులోనో అకస్మాత్తుగా ఏ చిరపరిచితుణ్నో కలుసుకున్న వాడిలా.

"హరిప్రసాద్ గారు నాకీ గది ఏర్పాటు చేస్తూ," ఇందులో దయ్యాలు తిరుగుతూంటాయని పుకారు ఉందండోయ్" అంటే నేను లక్ష్య పెట్టలేదు. అయితే నువ్వు ఇన్నిసార్లు ఇలా ఈ గదిలోకి వస్తూ పోతూ ఉంటావని నాకు తెలిసిఉంటే నేను చస్తే ఈగది పుచ్చుకునేవాణ్ణి కాను."

మా బలరాం నోరెత్తకుండా ఈ విమర్శని స్వీకరించాడు.

"నేను ఒప్పుకుంటాను. నా ప్రవర్తన మీకు అనుమానాస్పదంగా కనిపించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే నా ప్రత్యేక పరిస్థితినిబట్టి మీరు నన్ను క్షమించాలి. నేనిప్పుడు మళ్ళీ మీ గదిలోకి రావడానికి కారణం నేను మీ అమ్మాయిని పెళ్ళాడే విషయాన్ని గూర్చి మళ్ళీ మీతో ఒకసారి చర్చించదలచుకోడమే. మీరు మా వివాహం జరగడానికి వీలులేదు అంటున్నారు. "ఎందుకు వీలులేదు?" అని మిమ్మల్ని నేనిప్పుడు అడుగుతున్నాను. చెప్పండి. ఏం చెబుతారో?"

భీమారావు అతి గంభీరంగా ముఖంపెట్టి అన్నాడు.-"నా కూతురు పెళ్ళికి సంబంధించిన వేరే అభిప్రాయాలు నాకు ఉన్నాయి. నా నంతి పెళ్ళి చెయ్యవలసి వస్తే ధైర్యసాహసాలు లేని-పిరికి పందలైన ఈ కాలపు నాజూకు నాగరికులకి ఎంతమాత్రం దాన్ని



జలక్రీడ

ఫొటో: బి. గంగానాధ్-సికింద్రాబాద్

వ్వను. ధైర్యసాహసోపేతుడైనదృఢకాయుడైన, మగతనంగల, మంచి కుర్రాడికిస్తాను. నీమనస్సుని కష్టపెట్టడం నాకిష్టం లేదు-కాని నీవిషయంలో కన్నదాన్నీ, విన్నదాన్నీబట్టి నేనర్థంచేసుకున్న దేమంటే నువ్వొక 'బుఝదిల్'వని"

మాబలరాం అతి తీవ్రంగా ప్రతిఘటించాడు: "ఆ ప్రయోగం మీరు వెంటనే విత్ డ్రా చేసుకోవాలి-అయినా ఈ 'బుఝదిల్' శబ్దానికి అర్థంకూడా నాకు తెలియదు."

"బుఝదిల్" అంటే. చప్పబడిపోయిన, చల్లారిపోయిన హృదయం గలవ్యక్తి. సంకోచస్వభావం, పనికిమాలిన చచ్చు అభిప్రాయాలు కలవ్యక్తి. తనచుట్టూ ఇరుకు గోడలు కట్టుకుని ఆ మధ్యనున్నదే ప్రపంచం అనుకుంటూ బాహ్య ప్రపంచంతో ఏం సంబంధం లేకుండా
పరం వచ్చినప్పు
చూపించి, విపరీ
వాతావరణంతో
ఉండదు. హఠాత్తు
సింహాన్నో, పెద్దపులిని
ఏంచెయ్యాలో వాళ్ళకి
ఉన్నావు. ఆఫీసునుంచి ఇ.
ఉంటావనుకో, ఆకలిగొన్న భయంకరమైన తోడేలు అమాంతం మీదపడి నిన్ను చీల్చుకుతినెయ్యడానికి సిద్ధపడుతుందనుకో, అప్పుడు నువ్వేం చేస్తావు?"

"నేను ఆఫీసులో ఎక్కడా పని చెయ్యడం లేదు కనుక ఇటువంటి సమస్యకే ఇక్కడ తావులేదు"

"అయితే ఇంకోకలా అనుకుందాం. నువ్వు భద్రాచలం దగ్గిర పాపికొండల సౌందర్యాన్ని తిలకించడానికి వెళ్ళావనుకో, బాలకవులు అటువంటి పిచ్చిపనులు చేస్తూనే ఉంటారు కదూ. పాపికొండల దగ్గిర ఏ అడవిలోనో నువ్వు ఉంటావు, గోదావరి పాయ ఒకటి వరదరోజులు కనుక అతివేగంగా ప్రవహిస్తూ ఉంటుంది. నువ్వు ఇవతలినుండి అవతలికి వెళ్ళాలి. తాటిదూలాలతో కట్టిన వంతెన ఒకటుంటుంది. నువ్వు వంతెనమధ్యకి చేరుకుంటావు. హఠాత్తుగా అవతలి వేపునుంచి ఒక పెద్దపులి నీ వేపుకివస్తూ కనిపిస్తుంది. వెనక్కి చూస్తే అదే సమయంలో ఇద్దరు కోయదొరలు విల్లెక్కుపెట్టి పెద్దపులి కొట్టబోతూ కలిపిస్తారు. క్రిందికి చూస్తే ఒక పెద్ద మొసలి నోరు తెరుచుకుని నీకేసి చూస్తూ గుటకలు వేస్తూ ఉంటుంది. అటువంటి క్లిష్ట పరిస్థితిలో నువ్వేంచేస్తావో చెప్పు చూద్దాం."

మా బలరాం ఆ క్లిష్టపరిస్థితిని అతి నిశితంగా పరిశీలించాడు. వాడు ఒప్పుకోక తప్పలేదు. "నిజానికి అతి భయంకరమైన పరిస్థితే. చాల కంగారుపడవలసే ఉంటుంది. ఆ కంగారులో కాలుజారి క్రిందపడిపోడం కూడా తటస్థిస్తే ఏం ఆశ్చర్యం లేదు."

భీమారావు వికటాట్టహాసం చేస్తూ "ఆఅలా త్రోవలోకిరా. అటువంటి క్లిష్ట పరిస్థితిలో ఏం చెయ్యాలో మా మురళీధర్ కి బాగా తెలుసు" అన్నాడు.

"మీ మురళీధరా! ఆ ఇన్ స్పెక్టర్ సంగతా మీరనేది?" "అతనే, మా నా సంతికి కాబోయే భర్త. రాత్రి భోజనం కాగానే అతను నా సమ్మతిని కోరాడులే."

మా బలరాం క్రుంగిపోయాడు. అనుకోందే వచ్చిపడ్డ పిడుగులాంటి ఈ వార్తకి వాడొక్కసారిగా భూమిలోకి దించుకుపోయాడు. ఈ సంగతి ఇంతకి ముందే తను ఊహించి ఉండవలసింది. ఈ మిలిటరీ వాళ్లు పోలీసువాళ్లు ఎంతలేదన్నా ఒక

# ప్పులో విషం ★



**ఆడుతూ, దోగాడుతూ...**
—ముద్దులొలికే చిట్టిపాప.

...టితో ఒదిలిపెట్టలేదు

పరిస్థితుల్లో మా మురళీధర్ ... తెలుసా? గబుక్కున వంతెన మీంచి క్రిందికి దూకేస్తాడు. మొసలి తన దగ్గిరికి రాగానే తన చేతిలో ఉన్న కర్ర దాని నోట్లో దూర్చేస్తాడు. జేబులోంచి కత్తితీసి దానిరెండు కళ్లూ పొడిచేస్తాడు. తరువాత ప్రవాహం వాలులో కొట్టుకుపోయి ఒక సురక్షిత స్థలానికి జేరుకుంటాడు. అదుగో—అటువంటి పుత్రుడు నా అల్లుడుగా ఉండడానికి తగినవాడు."

మా బలరాం మళ్ళీ కిమ్మనలేదు. వెంటనే ఆ గదిలోంచి బయటికి వచ్చేశాడు. తన జేబులో "పప్పులో విషం" సురక్షితంగా ఉందన్న సంగతి కూడ వాడి నిరాశా హృదయాన్ని వెలిగించ లేక పోయింది. తిన్నగా తన గదికి వచ్చేసి జేబులోని పుస్తకం తీసి టేబిల్ మీద విసిరి పడేశాడు. గదిలో ఇటూ అటూ పచార్లు చెయ్య సాగాడు. వాడు రెండు మూడు రౌండ్లు తిరిగాడో లేదో ఇంతలో వాడిగదితలుపులు హఠాత్తుగా తెరుచుకున్నాయి.

పుస్తకం పోయిన సంగతి చూసుకుని భీమారావు తన వెనువెంటనే వచ్చి ఉంటాడని మా వాడు భ్రమపడ్డాడు. తను తెలివి తక్కువగా పుస్తకం టేబిల్ మీద ఎదురుగుండా పడేసినందుకు వాడు పశ్చాత్తాప పడసాగాడు. అయితే గదిలోకి వచ్చింది భీమారావు కాదు—ఇన్స్పెక్టర్ మురళీధర్!

వచ్చే రావడంతో మురళీధర్ మా వాడి ముఖంలోకి తీవ్రంగా చూశాడు—"తే, ఆ నగలూ సొమ్ము ఇలాపడేయ్" అన్నాడు.

మా బలరాం దిక్కు చచ్చిపోయాడంటే నమ్మండి!

"ఏం నగలూ? ఏం సొమ్ము?"

"ఏం నగలేమిటి? నీవు తీసిన నగలే."

"అంటే? మీ మాటలు నాకేం అర్థం కావడం లేదు."

ఇన్స్పెక్టర్ మురళీధర్ వినుగాఅన్నాడు "ఆనగ లేమిటో ఆ సొమ్మేమిటో నీకే తెలియాలి. జమీందారుగారి ఇంట్లో పేసా అయిఉండాలి. లేక భీమారావుగారి పెట్టెలో పేసా ఐఉండాలి. నువ్వు ఎవరి గదిలోంచి బయటికి వచ్చావో నేను సరిగ్గా చూడలేదు."

మా వాడికి ఇప్పుడిప్పుడు కొంచెం అర్థం కాసాగింది:

"ఓహో - నేను గదిలోంచి బయటికి వస్తూండగా చూశారా మీరు? అలా చెప్పండి!"

"ఏదో బ్రహ్మాండమైన చప్పుడైంది. నేను బాగా నిద్రలో ఉండి లేచాను. లేచి ఇంటి చుట్టూ తిరిగి చూశాను. ఎవరూ కనిపించ లేదు. లోపలికి వచ్చి మళ్ళీ నా గదికి వెళ్ళిపోతూండగా నడవలో నువ్వు కనిపించావు. ఏ గదిలోంచి వచ్చావో నాకు సరిగ్గా తెలియదు."

"నేను జరిగిన విషయం చెబుతాను, వినండి. అత్యవసరమైన ఒక వ్యక్తిగత విషయాన్ని గూర్చి మాట్లాడడానికి భీమారావు గారి గదికి వెళ్ళాను. మాట్లాడడం కాగానే వచ్చేశాను చోరీ ఏదో జరిగిందని మీరు అనవసరంగా భయపడుతున్నారు."

"మీరు చెప్పేది నిజమేనా?"

"అవును. మేం సింహాలు, పెద్దపులులు, మొసళ్లు, వాసంతి, అడవులు, కొండలూ ఇత్యాది అనేక విషయాల్నిగురించి చాలా రాత్రిదాకా బాతాఖానీ వేశాం. ఇప్పుడిప్పుడే నేను గదికి జేరుకున్నాను."

మురళీధర్‌కి అనుమానం ఇంకా పూర్తిగా తీరలేదు. అతను, "సరే - ఉదయం ఇంట్లో ఏమన్నాపోయిందని తెలిస్తే ఏంచెయ్యాలో నాకు తెలుసులెండి" అన్నాడు.

ఇంతలో మురళీధర్ దృష్టి హఠాత్తుగా టేబిల్ మీది పుస్తకంమీద పడింది. అతను అత్యుత్సాహంతో టేబిల్ దగ్గరికి వెళ్లాడు. "అరే! 'స్వర్ణమేఖల' క్రొత్త రచన! దీనికోసమే నేను చూస్తున్నాను. అద్భుతమైన డిటెక్టివ్ నవల. పత్రికల్లో చక్కని విమర్శనలుకూడ పడ్డాయి" అలా అంటూనే అతను "పప్పులో విషం" తీసుకుని చకచకా గదిలోంచి బెటికి వెళిపోయాడు. మా బలరాం ఏంచెయ్యలేక నోరు వెళ్ళబెట్టుకుని చూస్తూ ఉండిపోయాడు. రెండు మూడు నిమిషాలయాక కాని వాడికి ఒళ్లు తెలియలేదు. వాడు పెదఆవేశంతో వెంటనే వెళ్ళి తన ఆ నవల తిరిగి హస్తగతం చేసుకుందామనే ఉద్దేశ్యంతో లేవబోయాడు. కాని ఎట్టఎదుట ఇంకొక వ్యక్తి ఆకారాన్ని చూసి చటుక్కున ఆగిపోయాడు.

ఆక్షణంలో భీమారావు ఉగ్రస్వరూపం మావాడికి ప్రత్యక్షమైంది. పట్టరానికోపంతో అతను ఆపాదమస్తకం కంపించిపోతూన్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. గగ్గయ్య పోలికకీ దొమ్మేటి పోలికకీ తోడు రంగారావుపోలిక కూడ మావాడికి భీమారావులో కనిపించింది.

అతనుగర్జిస్తూ "దుర్మార్గుడా, నాడిటెక్టివ్ నవల ఇస్తావా లేదా?" అన్నాడు.

మావాడు అతిప్రయత్నంతో తనలోని బుర్ఖుదిల్ నాన్ని అణచుకొని కలిగాడు. వాడేం ఎరగనివాడిలా ఏం చలించకుండా, "నవల ఏమిటి?" అని అడిగాడు.

"నా గదిలోంచి నువ్వెత్తుకుపోయిన "పప్పులో విషం""

""పప్పులో విషం" పోయిందా? ఆశ్చర్యంగా ఉందే?"




రవి టాయిలెట్స్ అందముకు, వర్చస్సుకు

రవి గ్లిసరిన్ సోప్:—అన్ని కాలముల్లో ముఖ్యంగా వేసవికాలములో వాడదగినది. శరీరమునుమృదువుగను, కాంతిగనుఉంచును.

రవి వెజిటబుల్ హేరాయిల్:- శిరోజములను విస్తారంగా పెంపొందించును. దానిచక్కని సున్నితమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.

రవి స్నో:-ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును. సోల్ ఏజెంట్లు:-

ది న్యూస్టార్ & కంపెని, 10, వైద్యనాథ మొదలివీధి, తండియార్పేట, మద్రాసు-21.

"ఇస్తావా లేదా?" భీమారావు మళ్ళీ గర్జించాడు.

"ఆఁ, ఇప్పుడు తెలిసింది - మురళీధర్ మీ పుస్తకం తీసి ఉంటాడు."

"అబద్ధం—శుద్ధ అబద్ధం."

"నిజం, నామాట నమ్మండి. నిస్సందేహంగా అతనే తీశాడు. నేను మీ గదిలోకి వస్తూండగా మురళీధర్ దొంగలా లోపలి నుంచి బయటికివస్తూ కనిపించాడు అదంతా ఎందుకు? అతనిగదికి వెళ్ళిచూస్తే తెలిసిపోతుందిగా ఎవరు తీసిందీనీ."

భీమారావుకి నమ్మకం కలగలేదు— "అసంభవం! అతను అంతనీచత్వానికి ఒడిగట్టే రకం కాదు. వేటలో పెద్దపులిని తుపాకితో కాల్చి చంపగల మురళీధర్ ఇటువంటి పని ఎన్నటికీ చెయ్యడు."

"అతని నీచత్వం మీకేం తెలుసు. అతనితో ఘనిష్ట పరిచయంవున్న నాబోటివాళ్ళని ఎవర్నడిగినా చెప్తారు."

"వాసంతి నిస్తానని మాటకూడా ఇచ్చానే! సరే వెళ్ళిచూస్తే తేలిపోతుంది కదా. నీమాటే నిజమైతే ఇంక ఆ నీచుడికి నా పిల్లని..."

ఇద్దరూ మురళీధర్ గదికి వెళ్ళారు. గది కిటికిలోంచి వెలుతురు కనిపించింది. లోపల ఇన్‌స్పెక్టర్ మురళీధర్ పడుకునే "పప్పులో విషం" చదువుతున్నాడు.

భీమారావు భళ్ళున తలుపులు తోసుకుని లోపలికి వచ్చేశాడు. మురళీధర్ దగ్గిరికి ఒక్క గంతేసి అతని చేతిలోంచి పుస్తకం లాగేసుకున్నాడు.

"ఇదా సంగతి?" భీమారావు ఉరిమాడు.

"ఇదా సంగతి?" మావాడు కూడా ఉరిమాడు.

"నా డిటెక్టివ్ నవలని దొంగిలించిన దొంగ!" భీమారావు రిమార్కు చేశాడు.

మురళీధర్ తెల్లపోయాడు. "మీ డిటెక్టివ్ నవలా?," అన్నాడు.

"బలరాంగారి నడిగి తెచ్చుకున్నాను." అని వివరించబోయాడు.

"ఎంత పచ్చి అబద్ధాలో చూశారా? నా పుస్తకం రైల్లోపోయిన సంగతి మీకు తెలుసు కనుక సరిపోయింది."

"ఇదిగో, అబ్బాయి — ఇంక అనవసరమైన మాటలతో మనకి పనిలేదు. నిన్ను పోయిన సొత్తుతో సహా పట్టుకున్నాను. ఒక ముఖ్యమైన సంగతి నీతో చెబుతున్నాను— ఇంత నీచత్వానికి ఒడిగట్టిన తర్వాతకూడ నీకు నేను పిల్లనిస్తానని ఆశ ఉంటే వెంటనే దాన్ని వదులుకో."

"పూర్తిగా మనస్సులోంచి తుడిచి పారేసుకోండి."

"కాని-ఒక్క సంగతి—".

"ఇంక నేనేం వినక్కర్లేదు. రా, బలరాం మనం వెడదాం" ఇద్దరూ వచ్చేస్తూండగా మావాడన్నాడు, "అమ్మయ్య! పెద్ద గండం తప్పిందికాదూ!"

"ఎవరికి?"

"ఇంకా ఎవరి కేమిటండి? మన వాసంతి కండీ ఇటువంటి నీచుడికి ఆమెని అంటగడితే ఏమయేదో ఆలోచించండి కొంచెం! మర్యాదగా బ్రతికే ఒక బాల రచయిత మీ అమ్మాయికి భర్త కాబోతున్నాడన్న విషయం నిజంగా మీకు ఎంత ఆనందదాయకమో చూడండి."

భీమారావూ, మావాడూ సరిగ్గా మావాడి గది గుమ్మందాకా వచ్చారు. భీమారావు ఆగాడు! మావాడికేసి చూశాడు! కనుబొమలు కుంచించాడు.

"ఈ జరిగినదాని ఫలితంగా వాసంతిని నీకిస్తానని ఆశిస్తున్నావన్నమాట!"

"ఏం? ఇవ్వడం లేదా?"

"ఎంతమాత్రం లేదు."

మా బలరాంని హఠాత్తుగా ఏదో మొండి ధైర్యం ఆవహించింది. ఒక్కసారిగా అగ్గిరాముడైపోయాడు.

"అలాగా!" అని ఒకసారి హుంకరించాడు. చటుక్కున భీమారావు చేతిలోంచి "పప్పులో విషం" అతి విసురుగా లాక్కున్నాడు. వెంటనే తనగదిలోకి పరుగెత్తాడు. తలుపులు లోపల వేసుకుని గడియ బిగించేశాడు.

"ఇదిగో-బలరాం-" బైటినుంచి భీమారావు బ్రతిమాలుకోసాగాడు. తన చేతిలోంచి ఈ విధంగా "పప్పులో విషం" జారిపోవడం అతనికి చాలా నిరుత్సాహం కలగజేసింది.

లోపలినుంచి మావాడు సంతృప్తిగా అట్టహాసం చేశాడు. భీమారావుని ఎలాపడితే అలా ఆడించగలిగే స్థితిలో ఉన్నాడు వాడిప్పుడు.

"ఇదిగో-బలరాం, నా "పప్పులో విషం" నాకివ్వవూ?" భీమారావు బయటినుంచి ప్రాధేయపడుతున్నాడు.

"ఇచ్చేందుకు కొంత మాత్రం వీలులేదు. నేను చదవాలి. పత్రికలన్నీ అద్భుతమైన డిటెక్టివ్






# పప్పులో విషం

వదలని పొగిడిపారేస్తున్నారు, ఒక పత్రిక దీన్నిగురించి ఏం రాసిందో తెలుసా? "హృదయం(తుల్ని కదిల్చిపారేసే సన్నివేశాలు ప్రాణాల్ని స్తంభింపజేసే పరిశోధనలు"

తలుపు బయటనుంచి నిరాశా నిస్పృహలతో గూడిన నిట్టూర్పు మావాడికి వినిపించింది. వాడన్నాడు, "అయితే ఒకటి–మామయ్యా మామగా రదుగుతేమాత్రం నేను లేదనలేను సుమండీ. ఆయనమాట నాకు వేద వాక్కు కాదూ?"

బయట ఒక క్షణంవరకు నిశ్శబ్దం. తర్వాత, "సరేలేవోయ్," భీమారావు గొంతు వినిపించింది.

"అంటే, నా కోరికని మన్నిస్తారన్న మాటే కదూ?"

"అన్నమాటే మరి."

మా బలరాం వెంటనే గడియతీశాడు.

"రండి, మామగారూ, "పప్పులో విషం" మనిద్దరం కలిసి చదువుదాం. నా గదిలో కూర్చుందాం, రండి."

భీమారావు ఇందాకటి షాక్ నుంచి ఇంకా సరిగా కోలుకోలేదు. "నేను ఈ నిర్ణయం విషయంలో ఏం పొరపడలేదనే అనుకుంటాను."

"మీరు పొరపడ్డమా? ఎంతమాట!"

"నువ్వు వాసంతికి అన్నివిధాలా తగిన భర్తగా ఉంటావనే నే నాశిస్తున్నాను."

"ఉత్తమమైన ఆదర్శ భర్తగా ఉంటానవడంలో మీ రేం అనుమానించక్కర్లేదు."

ఓడిపోయిన వాడిలా ముఖం పెడుతూ భీమారావు, "నువ్వు నిజంగా ఆదర్శ భర్తవుగా ఉండకపోయినా నిజానికి నేను చెయ్యగలిగిందేం లేదు. "పప్పులో విషం" చదవకుండా నేనీరాత్రి నిద్రపోవడమనేది కల్లోని వార్త. డిటెక్టివ్ సోమదత్ తలకాయలేని రాక్షసుడి గుహలో బంధించబడడం వరకూ చదివాను. ఆ తరవాత ఏం జరిగిందో తెలుసుకోలేకపోతే నాకు ఈ రాత్రి నిద్ర పట్టదు."

మా బలరాం ఉత్సాహాతిరేకంతో గట్టిగా అరిచాడు, "ఏమిటి? నిజంగా తలకాయలేని రాక్షసుడు వస్తాడా, ఇందులో?"

భీమారావు అన్నాడు, "ఇందులో తలకాయలులేని రాక్షసులు ఇద్దరు వస్తారు."

"ఆశ్చర్యంగా ఉందే! రండి–కూర్చోండి–దీన్ని వెంటనే పూర్తిచేస్తేగాని నామనస్సు స్థిమితపడదు."

"ఇస్తావా లేదా?" భీమారావు మళ్ళీ గర్జించాడు.

"ఆఁ, ఇప్పుడు తెలిసింది – మురళీధర్ మీ పుస్తకం తీసి ఉంటాడు."

"అబద్ధం—శుద్ధ అబద్ధం."

"నిజం, నామాట నమ్మండి. నిస్సందేహంగా అతనే తీశాడు. నేను మీ గదిలోకి వస్తూండగా మురళీధర్ దొంగలా లోపలి నుంచి బయటికి వస్తూ కనిపించాడు అదంతా ఎందుకు? అతనిగదికి వెళ్ళి చూస్తే తేలిపోతుందిగా ఎవరు తీసిందీనీ."

భీమారావుకి నమ్మకం కలగ లేదు— "అసంభవం! అతను అంతనీచత్వానికి ఒడిగట్టే రకం కాదు. వేటలో పెద్దపులిని తుపాకితో కాల్చి చంపగల మురళీధర్ ఇటువంటి పని ఎన్నటికీ చెయ్యడు."

"అతని నీచత్వం మీకేం తెలుసు. అతనితో ఘనిష్ట పరిచయంవున్న నాబోటివాళ్లని ఎవర్నడిగినా చెప్తారు."

"వాసంతి నిస్తానని మాట కూడా ఇచ్చానే! సరే వెళ్ళిచూస్తే తేలిపోతుంది కదా. నీమాటే నిజమైతే ఇంక ఆ నీచుడికి నా పిల్లని..."

ఇద్దరూ మురళీధర్ గదికి వెళ్ళారు. గది కిటికీలోంచి వెలుతురు కనిపించింది. లోపల ఇన్స్పెక్టర్ మురళీధర్ పడుకునే "పప్పులో విషం" చదువుతున్నాడు.

భీమారావు భళ్లున తలుపులు తోసుకుని లోపలికి వచ్చేశాడు. మురళీధర్ దగ్గిరికి ఒక్క గంతేసి అతని చేతిలోంచి పుస్తకం లాగేసుకున్నాడు.

"ఇదా సంగతి?" భీమారావు ఉరిమాడు.

"ఇదా సంగతి?" మావాడు కూడా ఉరిమాడు.

"నా డిటెక్టివ్ నవలని దొంగిలించిన దొంగ!" భీమారావు రిమార్కు చేశాడు.

మురళీధర్ తెల్లబోయాడు. "మీ డిటెక్టివ్ నవలా?," అన్నాడు.

"బలరాంగారి నడిగి తెచ్చుకున్నాను." అని వివరించబోయాడు.

"ఎంత పచ్చి అబద్ధాలో చూశారా? నా పుస్తకం రైల్లోపోయిన సంగతి మీకు తెలుసు కనుక సరిపోయింది."

"ఇదిగో, అబ్బాయి — ఇంక అనవసరమైన మాటలతో మనకి పనిలేదు. నిన్ను పోయిన సొత్తుతో సహా పట్టుకున్నాను. ఒక ముఖ్యమైన సంగతి నీతో చెబుతున్నాను— ఇంత నీచత్వానికి ఒడిగట్టిన తర్వాతకూడా నీకు నేను పిల్లనిస్తాననే ఆశ ఉంటే వెంటనే దాన్ని వదులుకో."

"పూర్తిగా మనస్సులోంచి తుడిచి పారేసుకోండి."

"కాని–ఒక్క సంగతి—"

"ఇంక నేనేం వినక్కర్లేదు. రా, బలరాం మనం వెడదాం" ఇద్దరూ వచ్చేస్తూండగా మావాడన్నాడు, "అమ్మయ్య! పెద్ద గండం తప్పిందికాదూ!"

"ఎవరికి?"

"ఇంకా ఎవరి కేమిటండి? మన వాసంతి కండీ ఇటువంటి నీచుడికి ఆమెని అంటగడితే ఏమయేదో ఆలోచించండి కొంచెం! మర్యాదగా బ్రతికే ఒక బాల రచయిత మీ అమ్మాయికి భర్త కాబోతున్నాడన్న విషయం నిజంగా మీకు ఎంత ఆనందదాయకమో చూడండి"

భీమారావూ, మావాడూ సరిగా మావాడి గది గుమ్మందాకా వచ్చారు. భీమారావు ఆగాడు! మావాడికేసి చూశాడు! కనుబొమలు కుంచించాడు.

"ఈ జరిగినదాని ఫలితంగా వాసంతిని నీకిస్తానని ఆశిస్తున్నావన్నమాట!"

"ఏం? ఇవ్వడం లేదా?"

"ఎంతమాత్రం లేదు."

మా బలరాంని హఠాత్తుగా ఏదో మొండి ధైర్యం ఆవహించింది. ఒక్కసారిగా అగ్గిరాముడైపోయాడు.

"అలాగా!" అని ఒకసారి హుంకరించాడు. చటుక్కున భీమారావు చేతిలోంచి "పప్పులో విషం" అతి విసురుగా లాక్కున్నాడు. వెంటనే తనగదిలోకి పరుగెత్తాడు. తలుపులు లోపల వేసుకుని గడియ బిగించేశాడు.


"ఇదిగో–బలరాం–" బైటినుంచి భీమారావు బ్రతిమాలుకోసాగాడు. తన చేతిలోంచి ఈ విధంగా "పప్పులో విషం" జారిపోవడం అతనికి చాలా నిరుత్సాహం కలగజేసింది.

లోపలినుంచి మావాడు సంతృప్తిగా అట్టహాసం చేశాడు. భీమారావుని ఎలాపడితే అలా ఆడించగలిగే స్థితిలో ఉన్నాడు వాడిప్పుడు.

"ఇదిగో–బలరాం, నా "పప్పులో విషం" నాకివ్వవూ?" భీమారావు బయటినుంచి ప్రాధేయపడుతున్నాడు.

"ఇచ్చేందుకు కొంత మాత్రం వీలులేదు. నేను చదవాలి. పత్రికలన్నీ అద్భుతమైన డిటెక్టివ్




# పప్పులో విషం

నవలని పొగిడిపారేస్తున్నాయి, ఒక పత్రిక దీన్నిగురించి ఏం రాసిందో తెలుసా?

"హృత్తంత్రుల్ని కదిల్చిపారేసే సన్నివేశాలు ప్రాణాల్ని స్తంభింపజేసే పరిశోధనలు"

తలుపు బయటినుంచి నిరాశా నిస్పృహలతో గూడిన నిట్టూర్పు మావాడికి వినిపించింది. వాడన్నాడు, "అయితే ఒకటి-మా కాబోయే మామగారడుగుతేమాత్రం నేను లేదనలేను సుమండీ. ఆయనమాట నాకు వేద వాక్కు కాదూ?"

బయట ఒక క్షణంవరకు నిశ్శబ్దం. తర్వాత, "సరేలేవోయ్," భీమారావు గొంతు వినిపించింది.

"అంటే, నా కోరికని మన్నిస్తారన్న మాటే కదూ?"

"అన్నమాటే మరి."

మా బలరాం వెంటనే గడియతీశాడు.

"రండి, మామగారూ, "పప్పులో విషం" మనిద్దరం కలిసి చదువుదాం. నా గదిలో కూర్చుందాం, రండి."

భీమారావు ఇందాకటి షాక్ నుంచి ఇంకా సరిగా కోలుకోలేదు. "నేను ఈ నిర్ణయం విషయంలో ఏం పొరపడలేదనే అనుకుంటాను."

"మీరు పొరపడ్డమా? ఎంతమాట!"

"నువ్వు నాసంతతికి అన్నివిధాలా తగిన భర్తగా ఉంటావనే నే నాశిస్తున్నాను."

"ఉత్తమమైన ఆదర్శ భర్తగా ఉంటాననడంలో మీరేం అనుమానించక్కర్లేదు."

ఓడిపోయిన వాడిలా ముఖం పెడుతూ భీమారావు, "నువ్వు నిజంగా ఆదర్శ భర్తవుగా ఉండకపోయినా నిజానికి నేను చెయ్యగలిగిందేంలేదు. "పప్పులో విషం" చదవకుండా నేనీరాత్రి నిద్రపోవడమనేది కల్లోని వార్త. డిటెక్టివ్ సోమదత్ తలకాయలేని రాక్షసుడి గుహలో బంధించబడడం వరకూ చదివాను. ఆ తరవాత ఏం జరిగిందో తెలుసుకోలేకపోతే నాకు ఈ రాత్రి నిద్ర పట్టదు."

మా బలరాం ఉత్సాహాతిరేకంతో గట్టిగా అరిచాడు, "ఏమిటి? నిజంగా తలకాయలేని రాక్షసుడు వస్తాడా, ఇందులో?"

భీమారావు అన్నాడు, "ఇందులో తలకాయలులేని రాక్షసులు ఇద్దరు వస్తారు."

"ఆశ్చర్యంగా ఉందే! రండి-కూర్చోండి- దీన్ని వెంటనే పూర్తిచేస్తే కాని నామనస్సు స్థిమితపడదు."